సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 178

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం | 11 మే | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA





## జనంతోనే జీవితం....

ప్రజాప్రతినిధికి నిజమైన నిర్వచనంలా నిలిచిన ఆది

పిలిచిన వెంటనే పలికే నేత

ఇంటి వద్ద నిత్యం జనజాతరే

# ప్రజాసేవకే అంకితం



ఆది. అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ప్రభుత్వం రూపకల్పన చేసిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందుతున్నాయో లేదో ఆయన తనను కలిసిన ప్రజలను అడిగి మరీ తెలుసుకుంటున్నారు.



ఏడాదిలో 365 రోజులూ రోజులో 24 గంటలూ ఏ క్షణంలో ఎవరొచ్చి ఏ సమస్య చెప్పుకున్నా పరిష్కరించడమే అజెండాగా పెట్టుకున్నారు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండేందుకే తన నివాసాన్ని ప్రజాదర్బార్ గా మార్చేశారాయన.అధికారంలోనూ పదవిలోనూ లేనపుడే నిత్యం ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు తన సమస్యలుగా భావించి వాటిని పరిష్కరించేవారాయన. ప్రజాసమస్యలపై ఎన్నో పోరాటాలు..ఉద్యమాలు చేశారు. అటువంటిది ఇపుడు తనను గెలిపించిన ప్రజలకోసం ఎందాకైనా వెళ్లాల్సిందే అంటున్నారు ఆది.అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడు హైదరాబాద్ లో ఉండక తప్పది. మిగతా సమయాల్లో మాత్రం ఆయన నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి గోడును స్వయంగా వింటున్నారు. మెజారిటీ సమస్యలు అక్కడికక్కడే చిటికెలో పరిష్కరించేస్తున్నారు. అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవలసిన సమస్యలను ఆగమేఘాల మీద చేయిస్తున్నారు.పిలిస్తే పలికే నాయకుడు తమ ఎమ్మెల్యే కావడంతో వేముల వాడ నియోజక వర్గ ప్రజల ఆనందానికి అవధులు లేవు. నిత్యం ఆది నివాసం ముందు.. జన జాతరే జాతర.నియోజక వర్గం నలుమూలల నుంచి ఏదో ఒక పనిపై ఆదిని కలవడానికి నిత్యం వేలాదిగా జనం తరలి వస్తున్నారు వచ్చిన ప్రతీ ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ..వారి కష్టాలు ఓపిగ్గా అడిగి తెలుసుకుంటూ సాదరంగా వారి పనులు పూర్తి చేస్తున్నారు ఆది.

ఎండ లేదు..వాన లేదు.
రాత్రి లేదు ..పగలు లేదు.
కులం లేదు..మతం లేదు.
ప్రాంతం లేదు..వర్గం లేదు.
విసుగు లేదు..విరామం లేదు.
అలుపు లేదు..సొలుపు లేదు.

**గతంలో ఎన్నికల్లో ఓడినా ఆది శ్రీనివాస్ నియోజక వర్గంలోనే ఉంటూ ప్రజలతో మమేకం అవుతూ వారి ఆదరణ పొందారు.**


అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో జనం ఆదికి పట్టం కట్టారు. ఎమ్మెల్యే కావడంతో పాటు ఆయన సామర్ధ్యం..నాయకత్వ లక్షణాలు గుర్తించి ఆయన్ను ప్రభుత్వ విప్ గా నియమించారు. గెలిచాం కదా ప్రజలతో ఇంకేం పని అని అనుకోలేదు ఆది. గెలిపించిన ప్రజలకు మరింత ఎక్కువగా అందుబాటులో ఉంటూ వీలైనంత ఎక్కువ సేవ చేయడం తన బాధ్యత అనుకున్నారు. అందుకే నిరాడంబరంగా..నిజాయితీగా ప్రజలకు సేవ అందిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజక వర్గంలో వేల కోట్ల రూపాయల వ్యయంతో ఎన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారు







నిత్యం తమకు అందుబాటులో ఉంటూ ఏం కావలసి వచ్చినా తీరుస్తోన్న వేములవాడ ఎమ్మెల్యే తీరును చూసి నియోజక వర్గ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కూలీ నాలీ ప్రజలయితే ఆదిని తమ గుండెల్లోనే దాచుకున్నారు.ఎమ్మెల్యేపై ఎంతో అభిమానాన్ని పెంచుకున్నారు. ఎంతగా అంటే అక్కి రాజేష్ అనే ఓ యువకుడు ఏకంగా ఆది శ్రీనివాస్ బొమ్మను తన ఛాతీపై ఏకంగా



పచ్చబొట్టుగా వేయించుకున్నాడు. తన ప్రాణాలున్నంత వరకు ఆది రూపం తన గుండెలపై మెరవాల్సిందేనని అనుకున్నాడు. ఈ విషయాన్ని ఆ నోటా ఈ నోటా విని తెలుసుకున్న ఆది ఆశ్చర్యపోయారు. ఆక్కిని పిలిపించుకుని అతని ఛాతీపై తన రూపాన్ని పచ్చబొట్టు గా చూసుకుని ఉద్వేగానికి గురయ్యారు. ఇంతటి అభిమానాన్ని తట్టుకోవడం కూడా కష్టమే అన్నారు. ఇంత అభిమానాన్ని పొందడం తన పూర్వజన్మ సుకృతమే అన్నారాయన. అక్కి రాజేష్ అభిమానాన్ని వర్ణించడానికి తన వద్ద మాటలు లేవన్నారు. దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని ప్రజలకు మరింత ఎక్కువ మేలు చేయడానికి ప్రభుత్వ పరంగా పాటు పడతానని హామీ ఇచ్చారాయన.






# జనం గుండెల్లో నిలిచిపోయే సేవలందిస్తున్నారు

## గుండెల్లోనే కాదు గుండెలపైనా ముద్ర వేసుకున్నారు

### చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొని రైతును ఆదుకుంటాం



రాష్ట్రంలో వరి రైతులు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు ఆది శ్రీనివాస్. చివరి ధాన్యపు గింజ వరకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కోనరావు పేట మండలంలోని నాగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించిమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఏ రైతూ కూడా అనవసరంగా ఆందోళన చెందద్దని ఆయన ధైర్యం చెప్పారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసే పూచీ ప్రభుత్వానిదే అన్నారాయన. ఈ సందర్భంగా రైతులు స్పందిస్తూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చక్కగానే పనిచేస్తోందని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. వివిధ రకాల రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆది హామీ ఇచ్చారు.









అనిల్ కుమార్ కుంట....

SANDESH PLUS
93933 44405